# Social Paper - II

**Time : $2\frac{1}{2}$ Hours ]** **PARTS - A & B** **[Max. Marks : 50**

***Instructions :***

1. Answer the questions under **PART - A** on a separate answer book.
2. Write the answers to the questions under **PART - B** on the question paper itself and attach it to the answer book of **PART – A.**
3. Attach the given outline Map of **India** with the answer book of **PART - A.**

**Time : 2 Hrs. ]** **PART - A** **[ Marks : 35**

## SECTION - I

**5 × 2 = 10**

గమనిక : ప్రతి గ్రూపు నుండి కనీసం రెండింటికి తక్కువ లేకుండా ఎంచుకొని ఏవైనా 5 ప్రశ్నలకు జవాబులు రాయుము.

**Group – A**

1. అడవుల యొక్క ఆర్థిక ప్రాముఖ్యతను వివరింపుము.
2. జనసాంద్రత అనగానేమి ? భారతదేశ జనసాంద్రత ఎంత ?
3. భారతదేశంలో నూనెశుద్ధి కర్మాగారాలెచట ఉన్నాయి ?
4. విదేశీ వాణిజ్యం అనగానేమి ? అది ఎందుకు తప్పనిసరి ?

**Group – B**

5. అవ్యవస్థీకృత రంగం అనగానేమి ? ఉదాహరణలిమ్ము.
6. ద్రవ్యోల్బణమును నిర్వచింపుము.
7. మౌలిక పరిశ్రమలనగా నేమి ? ఉదాహరణలివ్వండి.
8. ఆర్థిక ప్రణాళికను ఎట్లు నిర్వచింపవచ్చును ?

## SECTION - II

**4 × 1 = 4**

సూచన : ఈ క్రింది వానిలో ఏవేని నాలుగు ప్రశ్నలకు ఒకటి లేక రెండు వాక్యాలలో సమాధానాలను రాయుము.

9. "డూన్" మరియు "కనుమ" లకు మధ్య గల భేదమేమి ?
10. ఋతుపవనము అనగానేమి ?
11. NREP ను విస్తరింపుము.
12. అసంపాదిత ఆదాయం అనగానేమి ?
13. ఇంధన ఖనిజాలు మూడింటిని పేర్కొనండి.
14. తృతీయ రంగంలోని రెండు ప్రధాన అంశాలేవి ?

## SECTION - III

**4 × 4 = 16**

సూచన : ప్రతి విభాగము నుండి రెండు ప్రశ్నలకు తక్కువ లేకుండా ఎంపిక చేసుకొని ఏవేని నాలుగు ప్రశ్నలకు సమాధానాలను రాయుము.

**Group – A**

15. ఉపఖండం అనగానేమి ? భారతదేశం ఉపఖండంగా ఎందుకు పిలువబడుతుంది ?
16. థార్న్‌థ్వైట్ యొక్క భారతదేశ శీతోష్ణస్థితి ప్రాంతముల వర్గీకరణను వివరింపుము.

www.eenadupratibha.net

17. భారతదేశంలో వ్యవసాయం ప్రాముఖ్యతను వివరించండి.

18. రోడ్డు రవాణా సౌకర్యాల వల్ల కలిగే ప్రయోజనాలేవి ?

**Group – B**

19. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థను – సామ్యవాద ఆర్థిక వ్యవస్థతో పోల్చుము.
20. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వివరించండి.
21. 'హరిత విప్లవం' అనగానేమి ? ప్రధాన అంశాలను వివరించండి.
22. భారతదేశంలో ప్రణాళికల సాధారణ లక్ష్యాలను వివరించండి.

## SECTION - IV

**5 × 1 = 5**

**సూచన :** మీకివ్వబడిన భారతదేశ పటంలో ఈ క్రింది వానిని గుర్తించుము.

23. **Group 'A'**

1. న్యూఢిల్లీ 2. లక్షదీవులు 3. కోల్‌కత్తా ఓడరేవు 4. హిమాలయాలు 5.కృష్ణా నది

లేదా

**Group 'B'**

1. గాంధీనగర్ 2. విశాఖపట్నం ఓడరేవు 3. హిందూ మహాసముద్రం 4. 5వ నెంబర్ జాతీయ రహదారి 5. ఆరావళి శ్రేణులు

**Time : 30 Minutes]** **PART - B** **[ Marks : 15**

**Note :** ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానములు వ్రాసి ప్రధాన సమాధాన పత్రంతో జతచేయండి.

**సూచనలు :**
1. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.
2. ప్రతి ప్రశ్నకు **1/2** మార్కు.
3. **1** నుండి **10** ప్రశ్నల వరకు సమాధానములు A, B, C, D ల క్రింద ఇవ్వబడ్డాయి. సరియైన సమాధానమును సూచించు అక్షరాన్ని ( A, B, C, D ) గడిలో వ్రాయాలి.
4. కొట్టివేసి రాయడం, దిద్దడం అంగీకరించబడదు.

**I. సరియైన సమాధానమును ఎన్నుకొని ప్రక్కన గల కుండలీకరణములో వ్రాయండి.** **10 × 1/2 = 5**

**1. భారత కాలమానానికి, గ్రీనిచ్ కాలమానానికి తేడా** ( )

A) 4 గంటలు B) $6^1/_2$ గంటలు
C) $5^1/_2$ గంటలు D) 5 గంటలు

**2. టెథిస్ సముద్రంలో నిక్షేపింపబడిన అవక్షేపాలు ముడుతలు పడి వీటిగా మారాయి.** ( )

A) గోండ్వానా పీఠభూమి B) హిమాలయ పర్వతాలు
C) వింధ్య పర్వతాలు D) ఆరావళి పర్వతాలు

**3. "మౌసమ్" అను పదం ఈ భాషకు చెందినది** ( )

A) అరబిక్ B) ఆంగ్లం
C) లాటిన్ D) హింది

**4. మన దేశంలో పురాతన ఒండ్రుమట్టిని ఇలా పిలుస్తారు.** ( )

A) ఖాదర్ B) భంగర్
C) టెరాయి D) బాబర్

**5. తిరుపతి పుణ్యక్షేత్రం ఈ కొండలలో ఉంది.** ( )

A) సహ్యాద్రి శ్రేణులు B) నీలగిరులు
C) శేషాచలం కొండలు D) నల్లమల కొండలు

**6. ఖరీఫ్ పంట ఋతువు** ( )

A) జూన్ నుండి అక్టోబరు
B) నవంబరు నుండి మార్చి
C) ఏప్రిల్ నుండి జూన్
D) అక్టోబరు నుండి డిసెంబరు

**7. అనిచ్ఛాపూర్వక, స్వచ్ఛంద నిరుద్యోగాల మధ్య భేదాన్ని మొదట గుర్తించిన ఆర్థికవేత్త** ( )

A) D.R. గాడ్గిల్ B) దాదాబాయ్ నౌరోజి
C) J.M. కీన్స్ D) D. మాథూర్

www.eenadupratibha.net

8. 1994 టెలికమ్యూనికేషన్ విధానం ఈ విధంగా ప్రతిపాదించింది.
A) ఉపాధి పెంచడం ( )
B) ప్రయివేటు పెట్టుబడి పెంచడం
C) కేబుల్ లైన్స్ పెంచడం
D) విదేశీ పెట్టుబడి తగ్గించడం

9. ప్రణాళికా సంఘం ఏర్పడినది ( )
A) 1949 B) 1950
C) 1952 D) 1953

10. 2001 జనాభా లెక్కల ప్రకారం మన దేశ అక్షరాస్యత రేటు ( )
A) 52.2 B) 18.3
C) 65.3 D) 76.8

**II. ఈ క్రింది ఖాళీలను సరియైన పదములతో పూరింపుము.** **10 × 1/ 2 = 5**

11. ............ రాష్ట్రములో ముందుగా సూర్యోదయం అవుతుంది.

12. జాతీయ అటవీ విధానాన్ని ........................ సం॥లో ప్రవేశపెట్టారు.

13. భారతదేశంలో చెరువులు ఎక్కువగా .................. రాష్ట్రంలో ఉన్నాయి.

14. మన దేశంలో మొట్టమొదటి సిమెంట్ కర్మాగారం ......... వద్ద నిర్మించబడింది.

15. సిమ్లా .................. రాష్ట్ర రాజధాని.

16. ..................... వ్యవస్థలో సప్లయి, డిమాండ్ శక్తులు ధరల స్థాయిని నిర్ణయిస్తాయి.

17. ప్రస్తుతం "అట్టడుగు వర్గాల వారికి ఆరోగ్యం" అనే పథకం, మార్పు చేయబడిన .................. పథకం.

18. ఆర్థిక వ్యవస్థలో బ్యాంకింగ్, వాణిజ్యం, కమ్యూనికేషన్స్ .................. రంగంలో భాగం.

19. షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులు .......................... నిబంధనలకు లోబడి వుంటాయి.

20. పేదరిక నిర్మూలనా పథకం (గరీబీ హటావో) .............. పంచవర్ష ప్రణాళికా కాలంలో ప్రముఖంగా ఉంది.

**III. ఈ క్రింది వానిని జతపరచుము.** **10 × 1/2 = 5**

| GROUP - A | | GROUP - B |
|---|---|---|
| 21. భారతదేశ దక్షిణపు కొన | ( ) | A) ఆరావళి శ్రేణులు |
| 22. అతి ప్రాచీన ముడుత పర్వతాలు | ( ) | B) విశాఖపట్నం |
| 23. చంబల్ | ( ) | C) అహ్మదాబాదు |
| 24. మలబారు తీరంలోని రేవు | ( ) | D) కాశ్మీర్ |
| 25. నూలు వస్త్రాలు | ( ) | E) కన్యాకుమారి |
| | | F) రాజస్థాన్ |
| | | G) కొచ్చిన్ |
| | | H) హిమాలయాలు |

| GROUP - A | | GROUP - B |
|---|---|---|
| 26. రైతు కూలీల పథకం | ( ) | A) నిరుద్యోగం |
| 27. పేదరిక నిర్మూలనా కార్యక్రమం | ( ) | B) వ్యవసాయం |
| 28. ప్రాథమిక రంగం | ( ) | C) పరిశ్రమలు |
| 29. ప్రణాళికల వైఫల్యం | ( ) | D) ఉపాధి పెంచడానికి చర్య |
| 30. భారత్ – చైనా యుద్ధం | ( ) | E) సమగ్ర గ్రామీణాభివృద్ధి పథకం |
| | | F) విద్యావకాశం పెంచడానికి చర్య |
| | | G) 1962 |
| | | H) 1965 |

www.eenadupratibha.net

Time : $\frac{1}{2}$ Hour ] **PART - B** [Max. Marks : 20

## మొదటి భాగము

**అ) ఈ క్రింది గద్యభాగాన్ని చదివి, దాని కింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.** 4

శ్రీకృష్ణదేవరాయలు విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన రాజులలో అగ్రగణ్యుడు. వీరి ఆస్థానంలో అష్ట దిగ్గజములనే పేరుతో ఎనిమిది మంది కవి పండితులుండేవారు. వారిలో అల్లసాని పెద్దన మొదటివాడు. ఈయన "మనుచరిత్రము" అనే ప్రబంధమును వ్రాశాడు. శ్రీకృష్ణదేవరాయలు తాను స్వయంగా కవి, కళాపోషకుడు. ఈయన "ఆముక్త మాల్యద" అనే ప్రబంధాన్ని వ్రాశాడు. దీనికి "విష్ణుచిత్తీయము" అనే నామాంతరం ఉంది. ఈయన ఆస్థానంలో "వికటకవి" అనే పేరుగాంచిన తెనాలి రామకృష్ణ కవి "పాండురంగ మాహాత్మ్యము" అనే కావ్యాన్ని వ్రాశాడు.

ప్రశ్నలు :

1. విజయనగర సామ్రాజ్యాన్ని పరిపాలించిన రాజులలో అగ్రగణ్యుడు ఎవరు ?
2. అష్ట దిగ్గజములలో మొదటివాడు ఎవరు ?
3. "ఆముక్త మాల్యద" కు గల నామాంతరమేమి ?
4. తెనాలి రామకృష్ణ కవి రచించిన కావ్యమేది ?

**ఆ) ఈ క్రింది పద్యాన్ని చదివి, దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.** 4

తల్లి దండ్రి మీద దయ లేని పుత్రుండు
పుట్ట నేమి వాడు గిట్టనేమి
పుట్టలోన చెదలు పుట్టదా ! గిట్టదా!
విశ్వదాభిరామ! వినురవేమ!

ప్రశ్నలు :

5. ఎవరి మీద దయ కలిగి ఉండాలి ?
6. చెదలు ఎక్కడ పుట్టి గిట్టుతుంది ?
7. దయ లేని కుమారుడిని కవి దేనితో పోల్చాడు ?
8. ఈ పద్యాన్ని రచించిన కవి ఎవరు ?

## రెండవ భాగము

**అ) ఈ క్రింది వాక్యాలను ఆధునిక వచనంలోకి మార్చి వ్రాయండి.** 2

9. పురుషుడు న్యాయము తప్పక విద్యాధనంబులు గడింపవలెను.
10. ఈ పరతంత్ర జీవనమునెట్లు భరింతురు ?

**ఆ) ఈ క్రింది వాక్యాల్లో క్రియను మార్చి, వ్యతిరేకార్థక వాక్యాలుగా వ్రాయండి.** 2

11. రచయిత బొండుమల్లెలమ్మి ధనికులను దోపిడీ చేయదలిచాడు.
12. లక్ష్మీబాయి తల్లిదండ్రులు పెట్టిన పేరును కూడ నిలుపుకోలేక పోయింది.

**ఇ) ఈ క్రింది ప్రత్యక్ష కథనాన్ని పరోక్ష కథనంలోకి మార్చండి.** 2

13. జరితారి తల్లితో "అమ్మా నీవు బ్రతికి యున్న మా వంటి పుత్రులను పొందవచ్చును" అని అన్నాడు.

**ఈ) ఈ క్రింది వాక్యంలో క్రింద గీతగీసిన మాటను ప్రధానంగా చేస్తూ, వాక్యాన్ని తిరగ వ్రాయండి.** 1

14. స్థానం నరసింహారావుగారు స్త్రీ పాత్రలతో నాటకరంగంలో ప్రఖ్యాతి చెందినాడు.

**ఉ) ఈ క్రింది కర్మణి వాక్యాన్ని కర్తరి వాక్యంగా మార్చండి.** 1

15. తెలుగులో కవిత్రయముచే మహాభారతం రచింపబడింది.

**ఊ) ఈ క్రింది సామాన్య వాక్యాలను సంశ్లిష్ట వాక్యంగా మార్చండి.** 1

16. తాత బొండుమల్లెలు కోశాడు. తాత వాటిని అమ్మి డబ్బు తెచ్చాడు.

**ఋ) ఈ క్రింది సామాన్య వాక్యాలను సంయుక్త వాక్యంగా మార్చండి.** 1

17. ఈ సంవత్సరము వర్షములు పడినవి. ఈ సంవత్సరము పంటలు పండలేదు.

**ౠ) ఈ క్రింది వానిలో రెండు జాతీయాలను వివరించండి.** 2

18. సలాంకొట్టు 19. అందె వేసిన చెయ్యి 20. తండోపతండాలు

www.eenadupratibha.net